# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక


సంచిక : 349 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | గురువారం | 6-2-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.

## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోడీ

ప్రయాగ్‌రాజ్,
అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మౌని అమావాస్య రోజు జరిగిన దుర్ఘటన తప్ప అన్ని రోజులు సజావుగా సాగుతున్నాయి. -మిగతా 2 లో

# ఢిల్లీలో బీజేపీకే మొగ్గు

కాషాయ పార్టీకి పట్టంగట్టిన ఎగ్జిట్ పోల్స్




- మెజార్టీ సర్వే నివేదిక లు బిజెపి వైపు
- హోరాహూరి తప్పదు అంటున్న మరికొన్ని సంస్థలు
- కాంగ్రెస్ ఖాత తెరవడం కష్టమేనని స్పష్టికరణ
- ఢిల్లీలో ముగిసిన పోలింగ్.. మొదలైన ఉత్కంఠ
- గెలుపు ధీమాలో బిజెపి నేతలు...

న్యూఢిల్లీ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని కొన్ని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బుధవారం నిర్వహించగా, వీటి ఫలితాలు ఈ నెల 8న ప్రకటించనున్నారు. -మిగతా 2 లో



## క్రికెటర్ గొంగడి త్రిషకు రూ.కోటి నజరానా

- అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్(నీలగిరి ఎక్స్ ప్రెస్)
అండర్-19 మహిళా టీ20 క్రికెట్ వరల్డ్ కప్‌లో రాణించిన భద్రాచలానికి చెందిన క్రికెటర్ గొంగడి త్రిషను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎంను త్రిష మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా సీఎం ఆమెన శాలువాతో సత్కరించి రూ..కోటి నజరానాను ప్రకటించారు. భవిష్యత్‌లో భారత్ తరపున మరిన్ని టోర్నీల్లో -మిగతా 2 లో



## ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ పోలింగ్

-8న ఓట్ల లెక్కింపును చేపట్టనున్న ఇసి
-మూడు ఆప్ నియోజకవర్గాలపైనే అందరి దృష్టి

న్యూఢిల్లీ,
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. 8న ఓట్ల లెక్కింపు జరుగనుంది. బిజెపి, ఆప్ హోరాహోరీగా ప్రచారం నిర్వహించి పోరాడాయి. ప్రస్తుతం ఢిల్లీలో ఏపార్టీకి మెజార్టీ వస్తుందనే సంగతి పక్కనపెడితే.. అందరి దృష్టి మూడేమూడు నియోజకవర్గాలపై ఉంది. -మిగతా 2 లో



## బీసీ కులగణన సర్వే తప్పుల తడక

- పార్లమెంట్ వేదికగా అబద్దాలు చెప్పిన రాహుల్
- అందుకు వెంటనే క్షమాపణలు చెప్పాలి
- రాహుల్‌కు లేఖ రాసిన కేటీఆర్..

హైదరాబాద్,
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వేలో బీసీ జనాభాను తగ్గించి వారిని దారుణంగా వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పులతడకగా లెక్కలు వేసి సర్వే -మిగతా 2 లో

# బీసీల జనాభాను తగ్గించామా?

## అందుకు ఆధారమేంది?

- బీఆర్ఎస్, బీజేపీలకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ప్రశ్న
- తప్పుడు ప్రచారం చేసి ప్రజలను గందరగోళ పరచొద్దు
- బీసీ, ఎస్సీల దశాబ్దాల కల సాకారమైందని వ్యాఖ్య



(నీలగిరి ఎక్స్ ప్రెస్)-హైదరాబాద్
బీసీల జనాభాను రాష్ట్ర ప్రభుత్వం తగ్గించిందా? మీ లెక్కేంది? అందుకు సంబంధించిన మీ వద్ద ఉన్న ఆధారమేంది? అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ప్రశ్నించారు. బీసీ, ఎస్సీల దశాబ్దాల కల సాకారమైందని చెప్పారు. అందువల్ల తప్పుడు ప్రచారం చేసి ప్రజలను గందగోళన పరచొద్దని విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, -మిగతా 2 లో

## కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు



- కులగణన జరగకుండా కుట్రల ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలు
- కులగణన సర్వే చేసిన అధికార యంత్రాంగానికి అభినందనలు
- కులగణనకు సహకరించిన ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు
- దేశం యావత్తూ తెలంగాణ వైపు చూస్తోందన్న భట్టి


హైదరాబాద్,
కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం తో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సామాజిక న్యాయం అమలుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే -మిగతా 2 లో

## హరీష్ రావుకు హైకోర్టులో ఊరట

12 వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం



హైదరాబాద్,
తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు మరోసారి ఊరట లభించింది. ఈ కేసులో హరీశ్ రావును ఫిబ్రవరి 12 వరకూ అరెస్టు చేయవద్దంటూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ -మిగతా 2 లో



## టెట్‌లో తగ్గిన ఉత్తీర్ణత

- పేపర్-1లో 59.48 శాతం, పేపర్-2లో 31.21 శాతం అర్హత
- గతసారి కంటే పేపర్-1లో 7.65 శాతం, పేపర్-2లో 2.97 శాతం మంది తగ్గుదల
- ఫలితాలు విడుదల చేసిన విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా

హైదరాబాద్
ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలను బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో -మిగతా 2 లో

# బిసి కులగణన సర్వే తప్పల తడక

(మొదటి తరువాయి)

పూర్తయిందని చెప్పడం ముమ్మాటికీ వెనకబడిన వర్గాలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వే పూర్తి చేసిందని లోక్ సభలో మీరు చెప్పడం పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించడమేనని కేటీఆర్ మండిపడ్డారు. లక్షలాది మంది వివరాలు సేకరించకుండా సర్వే ఎలా పూర్తవుతుందని రాహుల్‌ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడే కాంగ్రెస్ నిజస్వరూపం ఏడాది కాలంగా అనేక రూపాల్లో బయటపడిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బీసీల జనాభాను తగ్గించి చారిత్రక తప్పిదం చేసిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలోని వెనకబడిన వర్గాలు ఎప్పటికీ క్షమించవని కేటీఆర్ ధ్వజమెత్తారు. గ్యారెంటీల పేరిట చేసిన గారడీని, డిక్లరేషన్ పేరిట చేసిన ఈ దగాను చూసిన తర్వాత వచ్చే స్థానిక ఎన్నికల్లోనే కాదు.. ఏ ఎన్నికల్లోనూ ఇక కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ వేదికగా బీసీ డిక్లరేషన్ ఓ నాటకమని, బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల హామీ బూటకమని తేలిపోయిందని చెప్పారు. ఈ మేరకు తెలంగాణ బీసీలకు రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలంటూ కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు. తెలంగాణలో అమలు చేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్టు ఎలా ప్రచారం చేసుకుంటారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ కులగణన సర్వేను అంశాన్ని ఇతర రాష్టాల్లోన్రూ వాడుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే పార్లమెంట్‌లో దీని ప్రస్థావన తెచ్చారని ఆయన మండిపడ్డారు. కులగణన తప్పులను సవరించాల్సిన బాధ్యత మరిచి బంతిని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ బీసీ సంఘాల నేతలు ఏకంగా కులగణన నివేదికను చించివేసి నిరసన తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన అంతా తప్పులతడకేనని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంకేం కావాలని అన్నారు. ఈ సర్వేతో బీసీలకు న్యాయం జరగకపోగా కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అన్యాయం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి, బీసీల జనాభా తగ్గడం ఎలా సాధ్యమో చెప్పగలరా? రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశిరచే కీలకమైన కోటాను తప్పుల కుప్పగా తయారు చేయడం, కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న నిలువెత్తు నిర్లక్ష్యానికి అద్దంపడుతోందని అన్నారు. తప్పుడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని పార్లమెంట్‌లో రాహుల్ కోరడం మరో విడ్డూరమని అన్నారు. పదేళ్ల కిందట అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల సంఖ్య 1.85 కోట్లుగా తేలిందని, రాష్ట్ర జనాభాలో ఇది 51 శాతంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. మైనారిటీల్లో ఉన్న బీసీలనూ కలిపితే ఆనాడు బీసీల సంఖ్య

ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది పదేళ్ల తర్వాత కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వేలో బీసీల జనాభా 1.64 లక్షలకు ఎలా తగ్గిందని, 46 శాతానికి ఎలా పడిపోయిందో చెప్పాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. దశాబ్ద కాలంలో బలహీన వర్గాల జనాభా తగ్గినట్టు చూపిన ఈ తప్పుడు లెక్కలను ఎవ్వరూ నమ్మే పరిస్థితుల్లో లేరని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అసమగ్రంగా జరిగిన సర్వే పూర్తయిందని సాక్షాత్తూ దేశ అత్యున్నత చట్టసభలో పేర్కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సాక్షిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని తేలిపోయిందని కేటీఆర్ మండిపడ్డారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, చివరికి కాంగ్రెస్ పార్టీపరంగా మాత్రమే సీట్లు ఇస్తామని చేతులెత్తేయడం మోసం కాకపోతే మరేంటని కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణలోని బీసీ సమాజం సిద్ధంగా లేదని రాహుల్‌ని లేఖలో హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని మిరిచ్చిన మాటను ఏడాది కాలంలోనే మంటగలిపి బీసీల గొంతు కోశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో లబ్ది పొందడమే ఏకైక లక్ష్యంగా అబద్ధాలు ప్రచారం చేసి డిక్లరేషన్లకు ఘోరీ కట్టిన పాపం కాంగ్రెస్‌ను వెంటాడటం ఖాయమని అన్నారు.

# బీసీల జనాభాను తగ్గించామా?

(మొదటి తరువాయి)

బీర్ల ఐలయ్య, ఈర్లపల్లి శంకర్, పార్టీ నాయకులు చరణ్‌కౌశిక్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల చొరవతో బీసీ కులగణన, ఎస్సీ వర్గకరణకు మోక్షం లభించిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బీసీ కులగణన జరిగిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అనీ, బీహార్ లాంటి రాష్ట్రం కులగణన చేపట్టినా%ొ% అది కార్యరూపం దాల్చలేదన్నారు. కుల గణన సర్వేపై ప్రతిపక్షాలు విమర్శలకు బదులు సలహాలు, సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీ కులగణనపై ప్రతిపక్ష, స్వపక్ష నేతల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయన్నారు. బీసీల జనాభాను తగ్గించి చూపే ప్రయత్నం చేశారనడం సరైందికాదన్నారు. అన్ని అంశాలూ పరిగణనలోకి తీసుకుని పక్కాగా సర్వే చేసినట్టు చెప్పారు. 'ఏ లెక్కల ఆధారంగా కులగణన తప్పని అంటున్నారో ప్రతిపక్షాలు చెప్పాలి. మీరు చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపండి. రాజకీయ నాయకుల ఉచ్చులో బీసీ సంఘాలు, నాయకులు పడవద్దు' అని విజ్ఞప్తి చేశారు. బీసీలను అణగదొక్కిన పార్టీలు, నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. బీసీ లెక్కలు తగ్గాయంటూ మాట్లాడుతున్న వారికి ప్రామాణికమేంటని ప్రశ్నించారు. తప్పుడు మాటలతో బీసీలను ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. గత పదేండ్లలో బీసీలకు ఏం న్యాయం చేశారో బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీల జనాభా తగ్గించింది బీఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల ఆకాంక్ష నెరవేర్చ డంతో ప్రతిపక్షాలు కడుపుమంటతో అడ్డగోలుగా మాట్లాడుతున్నాయని విమర్శించారు. సమగ్ర కుటుంబ సర్వే మంచిదే అయితే దాన్ని ఎందుకు టేబుల్ చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కులగణనపై ఎవరికైనా అనుమానాలు ఉంటే అన్ని విషయాలూ మాట్లాడుకుంటామని సూచించారు. కాంగ్రెస్ నేతలు ఎంత చిన్నవారైనా, పెద్దవారైనా పార్టీ క్రమశిక్షణకు లోబడే ఉండాలని సూచించారు. పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా కులగణనకు ఇంకా వివరాలు ఇవ్వకపోతే ఇప్పటికైనా ఇవ్వాలని కోరారు.

# కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు

(మొదటి తరువాయి)

సమాచారాన్ని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలకు, సామాజిక పరంగా తీసుకునే నిర్ణయాలకు తప్పనిసరిగా వాడుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన సర్వే జరుగొద్దని కుట్ర దారులు తప్పుడు ప్రచారం చేసి సర్వేలో పాల్గొనద్దని పిలుపు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను అర్థం చేసుకొని సర్వే విజయవంతం కావడానికి ప్రజలు సహకరించి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టారన్నారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్న కుల గణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కుల గణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘంగా కసరత్తు చేశామని వివరించారు. 4 ఫిబ్రవరి 2024 న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, 16 ఫిబ్రవరి 2024న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. 10 అక్టోబర్ 2024 న సర్వే కోసం జీవో విడుదల చేశామన్నారు. సర్వే పర్యవేక్షణకు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన 19 అక్టోబర్ 2024 న సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 03, 889 ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించి వారికి శిక్షణ ఇచ్చి నిరంతరం ఈ పక్రియ విజయవంతంగా పూర్తి కావడం కోసం జిల్లా అడిషనల్ కలెక్టర్లను నోడల్ అధికారిగా నియామకం చేసి, జిల్లా కలెక్టర్ల నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మానిటరింగ్ చేసి పకడ్బందీగా సర్వే పూర్తి చేశామని వివరించారు. సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్సరే లాంటిదన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. గత కులగణన సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. ఈ కులగణన సర్వే దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కార మార్గం చూపించే పక్రియగా ఉపయోగపడుతుందన్నారు. మరి కొద్ది రోజుల్లోనే మీడియా మిత్రుల సమావేశం నిర్వహించి కుల గణన సర్వేకు సంబంధించిన అంశాలను డిటైల్డ్ గా ప్రజెంటేషన్ చేసి ప్రజల ముందు ఉంచుతామన్నారు. సర్వే సక్సెస్ కావడానికి మెండుగా సహకరించిన ప్రజలకు, మీడియా మిత్రులకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# హరీష్ రావుకు హైకోర్టులో ఊరట

(మొదటి తరువాయి)

ట్యాపింగ్ కేసులో చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును మాజీ మంత్రి ఆశ్రయించారు. క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు గతంలో విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయన్ను అరెస్టు చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా వాటిని పొగడిస్తూ ఈనెల 12 వరకూ అరెస్టు చేయవద్దని చెప్పింది. విచారణ సందర్భంగా ఈనెల 12న సీనియర్ లాయర్?తో వాదనలు వినిపిస్తామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడువు కోరారు. కాగా, ఇదే కేసులో అరెస్టయిన టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు తెలంగాణ హైకోర్టు ఇటీవల షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో మె?దట వారు నాంపల్లి కోర్టును ఆశ్రయించగా.. బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరించింది. దీంతో ఇద్దరూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పది నెలలుగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు. రూ.లక్ష పూచీకత్తుతో రెండు షూరిటీలూ సమర్పించాలని ఆదేశించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సైతం సమర్పించాలని చెప్పింది. కేసు దర్యాప్తు కొనసాగుతున్న దృష్ట్యా పోలీసులకు సహకరించాలని, సాక్షులను ప్రభావితం చేయె?ద్దంటూ భుజంగరావు, రాధాకిషన్ రావును హైకోర్టు ఆదేశించింది.

## టెట్‌లో తగ్గిన ఉత్తీర్ణత

(మొదటి తరువాయి)

విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా విడుదల చేశారు. టెట్ ఫలితాల్లో గతసారి కంటే ఈసారి ఉత్తీర్ణత తగ్గింది. గతేడాది నవంబర్ నాలుగున టెట్ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. గతనెల రెండు నుంచి 20 వరకు ఆన్‌లైన్‌లో రాతపరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. టెట్‌కు 2,75,753 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. పేపర్-1ను ఎనిమిది విడతల్లో ఏడు భాషల్లో (తెలుగు, హిందీ, ఉర్దూ, కన్నడ, మరాఠీ, తమిళం, బెంగాలీ) నిర్వహించామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేపర్-2ను 12 విడతల్లో ఏడు భాషల్లో (తెలుగు, హిందీ, ఉర్దూ, కన్నడ, మరాఠీ, తమిళం, సంస్కృతం) నిర్వహించామని పేర్కొన్నారు. టెట్ పేపర్-1కు 94,327 మంది దరఖాస్తు చేయగా, 69,496 మంది పరీక్ష రాశారని వివరించారు. వారిలో 41,327 (59.48 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

# ఢిల్లీలో బీజేపీకే మొగ్గు

(మొదటి తరువాయి)

ఈ నేపథ్యంలో పోలింగ్ సమయం ముగిసిన తరువాత అంటే బుధవారం సాయంత్రం పలు సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్‌ను విడుదల చేశాయి. ఇందులో ఎక్కువ ఎగ్జిట్ పోల్స్ స్వల్ప తేడాతో బీజేపీ విజయం సాధిస్తుందని వెల్లడించాయి. పీపుల్స్ పల్స్ బీజేపీకి 51 నుంచి 60 సీట్లు, ఆప్‌కు 10 నుంచి 19 సీట్లు వస్తాయని తెలిపింది. పీపుల్స్ ఇన్‌సైట్ బీజేపీ కి 40 నుంచి 44, ఆప్‌కి 25 నుంచి 29 సీట్లు వస్తాయని తెలిపింది. పి-మార్క్ బీజేపీకి 39 నుంచి 49, ఆప్‌కు 21 నుంచి 31 సీట్లు వస్తాయని అంచనా వేసింది. జెవిసి ఎగ్జిట్ పోల్ బీజేపీకి 39 నుంచి 45, ఆప్‌కు 22 నుంచి 31 సీట్లు వస్తాయని తెలిపింది. చాణక్య స్ట్రాటజీస్ ఎగ్జిట్ పోల్ బీజేపీకి 39 నుంచి 44, ఆప్‌కు 25 నుంచి 28 సీట్లు వస్తాయని తెలిపింది. అయితే రెండు సంస్థలు ఈ ఎన్నికల్లో ఆప్ విజయం సాధిస్తాయని అంచనా వేశాయి. వీ ప్రెసిడే ఆప్‌కు 46 నుంచి 52 సీట్లు, బీజేపీకి 18 నుంచి 23 సీట్లు వస్తాయని తెలిపింది. మైండ్ బ్రింక్ ఆప్‌కు 44 నుంచి 49 సీట్లు, బీజేపీకి 21 నుంచి 25 సీట్లు వస్తాయని అంచనా వేసింది. కాగా, ఈ ఎగ్జిట్ పోల్స్‌ను ఆప్ తిరస్కరించింది. సర్వే సంస్థలు ఆప్ ప్రభుత్వ పనితీరును తక్కువగా అంచనా వేశారని విమర్శించింది. ఆప్ జాతీయ అధికార ప్రతినిధి రీనా గుప్తా మాట్లాడుతూ 'గతంలోనూ అంటే 2013, 2015, 2020ల్లోనూ మీరు ఏ ఎగ్జిట్ పోల్ చూసినా ఆప్‌నకు తక్కువ సీట్లు వస్తాయనే చెప్పారు. కానీ నిజమైన ఫలితాల్లో ఆప్‌కు అంతకంటే ఎక్కువ సీట్లు వచ్చాయి' అని తెలిపారు. కాగా, మరో వైపు బీజేపీ ఈ ఎగ్జిట్ పోల్స్‌ను స్వాగతించింది. పోల్స్‌ను మార్పునకు సూచనగా పేర్కొనారు

## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

(మొదటి తరువాయి)

తాజాగా ప్రధాని మోడీ కూడా బుధవారం పుణ్యస్నానం ఆచరించారు. భీష్మ అష్టమి సందర్భంగా ఆయన ప్రయాజ్ రాజ్ వచ్చి త్రివేణి సంగంలో స్నానమాచరించి, సూర్యుడికి తర్పణం వదిలారు. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు.ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.

## క్రికెటర్ గొంగడి త్రిషకు రూ.కోటి నజరానా

(మొదటి తరువాయి)

పాల్గొని ఆడాలని సీఎం ఆకాంక్షించారు. టీ20 ప్రపంచకప్ సభ్యురాలైన ధృతి కేసరితో పాటు టీమ్ హెడ్‌కోచ్ నౌషీన్, ట్రైనర్ షాలినికి రూ.10లక్షల చొప్పున నజరానాను సీఎం రేవంత్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ క్రీడా చైర్మన్ శివ సేనారెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి షహనవాజ్ ఖాసీం, సోని బాలా దేవి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ పోలింగ్

(మొదటి తరువాయి)

ఈ మూడు నియోజకవర్గాల్లో ఎవరు గెలుస్తారనేది తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఈ మూడు నియోజవర్గాల్లో అధికార ఆప్‌కు చెందిన ముగ్గురు కీలక నేతలు పోటీచేయడంతో ఈ నియోజకవర్గాలపై ఆసక్తి నెలకొంది. మాజీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ప్రస్తుత ముఖ్యమంత్రి అతిషి, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో ఫలితం ఎలా ఉండబోతుందనే ఉత్కంఠ కొనసాగు తోంది. అరవింద్ కేజ్రీవాల్, అతిషి ఈజీగా గెలుస్తారని కొందరు రాజకీయ పండితులు అంచనా వేస్తుండగా ఈ రెండు నియోజకవర్గాల్లో బీజేపీ గెలిచే అవకాశాలు ఉన్నాయని చెప్పేవాళ్లు లేకపోలేదు. దీంతో ఈ మూడు నియోజకవర్గాల ఓటర్లు ఎలాంటి తీర్పునిచ్చారనేది తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఆప్ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్వయంగా న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారు. గత మూడు ఎన్నికల్లో వరుసగా ఇదే నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుస్తూ వస్తున్న కేజ్రీవాల్ నాల్గవసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 2020లో 21వేల687 ఓట్ల మెజార్టీతో గెలిచిన కేజ్రీవాల్ ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ నుంచి గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఢిల్లీ మాజీ సీఎం షీలాదీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ ఇదే నియోజకవర్గం నుంచి పోటీచేస్తుండగా.. బీజేపీ నుంచి పర్వేష్ సింగ్ వర్మ పోటీచేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి బలమైన అభ్యర్థి పోటీలో ఉండటంతో ఓట్లు చీలి బీజేపీ అభ్యర్థి గెలుస్తారనే అభిప్రాయాన్ని రాజకీయ విశ్లేషకులు కొందరు వ్యక్తం చేస్తున్నారు. విజయంపై ధీమాగా ఉన్నప్పటికీ అరవింద్ కేజ్రీవాల్‌ను మరోవైపు ఓటమి భయం వెంటాడుతుందనే ప్రచారం జరుగుతోంది. కేజ్రీవాల్ ఓడిపోతే మాత్రం రాజకీయంగా ఆయనకు గట్టి ఎదురుదెబ్బగా భావించాల్సి ఉంటుంది. ఢిల్లీ సీఎం అతిషి కల్కాజీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారు. ఆమె ఈ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఎదుర్కొన్నారు. కాంగ్రెస్ బలమైన అభ్యర్థిని నిలబెట్టడంతో ఆమెకు కొంత ఇబ్బంది ఏర్పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అల్కలంబ కాంగ్రెస్ నుంచి, రమేష్ బిదురి బీజేపీ నుంచి పోటీచేస్తున్నారు. రమేష్ బిదురి బీజేపీ నుంచి గతంలో ఎంపీగా పనిచేశారు. ముగ్గురు బలమైన అభ్యర్థులు కావడంతో ఈ నియోజకవర్గంలో గెలుపు ఎవరిని వరిస్తుందనేది ఉత్కంఠ రేపుతోంది. ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ కీలక నేత మనీష్ సిసోడియా ఈసారి తన నియోజకవర్గాన్ని మార్చుకున్నారు. ప్రతాప్‌గంజ్ నుంచి గత ఎన్నికల్లో పోటీచేసిన సిసోడియా ఈసారి జంగ్‌పుర నుంచి బరిలో దిగారు.

## తెలుగు పంచాంగం 6 /2/2025,గురువారం

**సమయ సమాచారం:**

**సూర్యోదయం:** ఉదయం 6:49

**సూర్యాస్తమయం:** సాయంత్రం 6:09

**తిథి:**

**శుక్ల పక్ష నవమి** – ఫిబ్రవరి 5 రాత్రి 11:40 నుంచి ఫిబ్రవరి 6 రాత్రి 10:53 వరకు

**శుక్ల పక్ష దశమి** – ఫిబ్రవరి 6 రాత్రి 10:53 నుంచి ఫిబ్రవరి 7 రాత్రి 9:26 వరకు

**నక్షత్రం:**

**కృతిక** – ఫిబ్రవరి 5 రాత్రి 9:04 నుంచి ఫిబ్రవరి 6 సాయంత్రం 7:29 వరకు

**రోహిణి** – ఫిబ్రవరి 6 సాయంత్రం 7:29 నుంచి ఫిబ్రవరి 7 సాయంత్రం 6:40 వరకు

**శుభ సమయాలు:**

అమృతకాలం: ఉదయం 10:48 నుంచి మధ్యాహ్నం 12:22 వరకు

అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:07 నుంచి 12:52 వరకు

**అశుభ సమయాలు:**

రాహుకాలం: మధ్యాహ్నం 1:48 నుంచి 3:13 వరకు

యమగండం: ఉదయం 9:36 నుంచి 11:01 వరకు

**దుర్ముహూర్తం:**

ఉదయం 10:15 నుంచి 11:00 వరకు

మధ్యాహ్నం 2:50 నుంచి 3:35 వరకు

**వర్జ్యం:** రాత్రి 9:34 నుంచి 11:08 వరకు

**పండితుల సూచనలు:**

గురువారం బృహస్పతి పూజకు అత్యంత అనుకూలమైన రోజు. గురునాథునికి విశేష పూజలు చేయడం, వ్రతాలు ఆచరించడం శుభప్రదం.


## అనుమానాస్పద స్థితిలో ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థి మృతి




**షాద్ నగర్, ఫిబ్రవరి 5** (నీలగిరి ఎక్స్ ప్రెస్)

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని శాస్త్ర గ్లోబల్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న కోరేమోని నీరజ్ అనుమానాస్పద స్థితిలో పాఠశాల భవనం రెండవ అంతస్తు నుండి పడి మృతి చెందాడు. ఈ సంఘటన విద్యార్థి కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, నీరజ్ తండ్రి కోరేమోని హరిభూషణ్, బీజేపీ షాద్ నగర్ పట్టణ అధ్యక్షులు, గాయపడిన తమ కుమారుడిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నీరజ్ మృతి చెందాడు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నీరజ్ మరణం అనుమానాస్పద పరిస్థితుల్లో చోటు చేసుకోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థి మరణంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి నిజానిజాలు వెలికి తీయాలని విద్యార్థి కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.


## షాద్ నగర్‌లో రైల్వే గేటు మరమ్మత్తుల కారణంగా మూసివేత




**షాద్ నగర్, ఫిబ్రవరి 5 (నీలగిరి**

షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటానిపల్లి రైల్వే గేటు 6, 7, 8, 9 నాలుగు రోజుల పాటు మరమ్మత్తుల కారణంగా మూసివేయబడుతుందని రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులు ఈ నాలుగు రోజుల కాలంలో ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. రైల్వే గేటు మూసివేత కారణంగా ప్రజలు కొంత అసౌకర్యానికి గురవుతారని, ఇది తాత్కాలికమైన ఇబ్బంది అని, మార్గంలో చేసే మరమ్మత్తుల పనుల అనంతరం త్వరలో గేటును మళ్లీ తెరుస్తామని రైల్వే అధికారులు పేర్కొన్నారు. ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా రైల్వే అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలు సుగమంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటారని తెలియజేశారు.

## షాద్ నగర్ నుండి అరుణాచల గిరిప్రదక్షిణ బస్సు సేవలు ప్రారంభం




**షాద్ నగర్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్**

: అరుణాచల గిరిప్రదక్షిణ పురస్కరించుకొని షాద్ నగర్ డిపో నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సేవలు ప్రారంభించబడుతున్నాయి. ఈ బస్సు ఫిబ్రవరి 10, 2025 న సాయంత్రం 8 గంటలకు షాద్నగర్ బస్ స్టేషన్ నుండి బయలుదేరుతుంది. ప్రయాణానికి ముందు కాణిపాకం మరియు గోల్డెన్ టెంపుల్ దర్శనం చేయనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 11, 2025 న రాత్రి వరకు ఈ బస్సు అరుణాచలం చేరుకుంటుంది. పౌర్ణమి రోజైన ఫిబ్రవరి 12, 2025 న గిరిప్రదక్షిణ అనంతరం సాయంత్రం అరుణాచలం నుండి బయలుదేరి ఫిబ్రవరి 13, 2025 న ఉదయం షాద్నగర్ చేరుకుంటుంది. ఈ ప్రత్యేక బస్సు సేవలకు పెద్దలకు ?3600 మరియు పిల్లలకు ?2400 చార్జీగా నిర్ణయించబడింది. ప్రయాణికులు అడ్వాన్స్ రిజర్వేషన్ కోసం 9440919113 మరియు 9182645281 నంబర్లను సంప్రదించవచ్చు. షాద్నగర్ పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని షాద్నగర్ డిపో మేనేజర్ తెలిపారు.

# సగర శంఖారావం సభకు తరలిరండి

**కల్వకుర్తి, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఈ రోజు కల్వకుర్తి పట్టణంలో కల్వకుర్తి మండల అధ్యక్షుడు వావిలాల సురేష్ ఆధ్వర్యంలో స్వాతి మినీ ఫంక్షన్ హాల్‌లో సగర (ఉప్పర) శంఖారావం సన్నాహక సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సగరులను భవన నిర్మాణ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అలాగే, బిసి–డి నుండి బీసీ ఏ గ్రూపులో చేర్చాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయుటకు సగరులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సగరులంతా ఐకమత్యంగా ఉంటేనే హక్కులను సాధించుకోవచ్చని, హక్కుల కోసం పోరాటం చేయాలని ప్రాముఖ్యతను చెప్పారు. ఈనెల 16న నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగే సగర శంఖారావం సభకు గ్రామాల నుండి ప్రతి ఒక్క సగరుడు పాల్గొనాలని పిలుపునిచ్చారు.




ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పడకంటి వివేకానంద, జిల్లా ముఖ్య సలహాదారులు వావిలాల భీమయ్య, జిల్లా కోశాధికారి పడకంటి రాజు, జిల్లా ప్రధాన వక్త సూరంపల్లి సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాసులు, గంగాపురం తిరుపతయ్య, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కొల్లే దామోదర్, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు వావిలాల రాకేష్, ప్రధాన కార్యదర్శి శేఖర్, జిల్లా ప్రచార కార్యదర్శి ఇంద్రాల నరేష్, కల్వకుర్తి మండల గౌరవ అధ్యక్షుడు శేగురి దుర్గయ్య సాగర్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు రొట్టె రాజు, ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి జంగయ్య, కోశాధికారి వావిలాల యాదగిరి, కల్వకుర్తి మండల ప్రధాన కార్యదర్శి వావిలాల హరికృష్ణ, కల్వకుర్తి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి శేగురి నరేష్, వంగూర్, ఊరుకొండ, వెల్దండ, చారగొండ మండలాల గ్రామ అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సర్వోదయనగర్‌లో వ్యక్తి ఆత్మహత్య

**మీర్ పేట, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సర్వోదయ నగర్ మంత్రాల చెరువు వద్ద ఆత్మహత్య ఘటన చోటు చేసుకుంది. మీర్పేట్ గ్రామానికి చెందిన వెంకటేష్ (50) అనే వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని స్థానికులు తెలిపారు. కుటుంబ కలహాల వల్ల మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్‌కి పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఎంఎస్ డిజిటల్ ఫోటో స్టూడియో ప్రారంభించిన శ్రీనివాస్ యాదవ్



**తలకొండపల్లి, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వద్దె సాయి కుమార్ నూతన ఎం.ఎస్. డిజిటల్ ఫోటో స్టూడియో ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎం.పీ.పీ సీ.ఎల్. శ్రీనివాస్ యాదవ్ రిబ్బన్ కట్ చేసి, సాయి కుమార్ కు అభినందనలు తెలిపారు. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు లోనవ్వకుండా, ఉద్యోగం రాలేదని బాధపడకుండా, స్వశక్తితో వ్యాపారం చేయడం ద్వారా జీవితంలో ముందుకు వెళ్ళడం సాధ్యమని చెప్పారు. యువత స్వశక్తితో ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యుడు ముజుబర్ రహమాన్, ఈనాడు రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్, బాల కుమార్ గౌడ్, శేఖర్ రెడ్డి, ఆరిఫ్, శ్రీరామ్, ఆంజనేయులు, నాగరాజు, అబ్బాస్, శేఖర్ యాదవ్, రాఘవేందర్, రాము, విష్ణు, లక్ష్మణ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో జాలే బ్రదర్స్ స్వగృహంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నేడు హైదరాబాద్‌లో జాలే బ్రదర్స్ నరసింహారెడ్డి మరియు తిలక్ రెడ్డి ఆహ్వానం మేరకు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి జాలే బ్రదర్స్ స్వగృహాన్ని సందర్శించి ఆతిధ్యం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జానారెడ్డి స్థానిక ప్రజలతో మరియు నాయకులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. జానారెడ్డి వారికి ఆతిధ్యం ఇచ్చినందుకు జాలే బ్రదర్స్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బూరుగు నాగరాజు గుప్త (ఏసిపి )

**మర్రిగూడ,ఫిబ్రవరి 5 ( నీలగిరి ఎక్స్ ప్రెస్) :**




ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నల్గొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన బూరుగు నాగరాజు గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... నా మీద నమ్మకంతో ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర ఉపా అధ్యక్షులుగా నియమించిన ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి జాతీయ అధ్యక్షులు (ఏసిపి) గండె ప్రేమ్ గాంధీ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఏ ఒక్క ఆర్యవైశ్యుడికి ఆపద వచ్చిన ముందు ఉంటాను అని అన్నారు. ఆర్యవైశ్యులు ఆపదలో ఉంటే ఆదుకోవడం ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి ముఖ్య ఉద్దేశమని నాగరాజు గుప్త తెలిపారు .

## ఏపీలో పుంజుకున్న రియల్ ఎస్టేట్ రంగం



**అమరావతి, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థిరాస్తి రంగంలో నెలకొన్న స్తబ్ధత క్రమంగా వీడుతోంది. ప్రభుత్వం తీసుకున్న చొరవలతో రియల్ ఎస్టేట్ రంగం మళ్లీ పుంజుకుంటోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024 ఏప్రిల్ నుండి) జనవరి నెలాఖరు వరకు 17,30,131 డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్లు జరగ్గా, ప్రభుత్వ ఖజానాకు రూ. 8,229.77 కోట్ల ఆదాయం జమైంది. రాజధాని ప్రభావం కలిగిన ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాలతో పాటు విశాఖపట్నం జిల్లాలో స్థిరాస్తి లావాదేవీలు ఎక్కువగా జరుగుతున్నాయి. రాజధాని అమరావతిలో పెద్ద ఎత్తున స్థిరాస్తి లావాదేవీలు జరుగుతూ, పరిశ్రమకు ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మరియు పెట్టుబడిదారుల విశ్వాసం పెరగడంతో, ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ జరుగుతోంది. ఈ లావాదేవీలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మంచి ప్రగతిని చూపిస్తున్నాయి. రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోవడం వల్ల ఆర్థిక వ్యాపారాలకు మరియు ఉద్యోగావకాశాలకు మరింత శక్తి చేకూరుతుంది.

## షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐల బదిలీలు

**షాద్ నగర్, ఫిబ్రవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఇద్దరు ఎస్ఐలకు స్థాన చలనం కలిగింది. గత కొంతకాలంగా షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఎస్ఐ దేవకి, ఎస్ఐ బలరాం బదిలీ అయ్యారు. ఎస్సై దేవకి షాబాద్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా, ఎస్ఐ బలరాం మాదాపూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. అదేవిధంగా, షాద్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐ రవీందర్ నాయక్ కొందుర్గు మండల పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. కొందుర్గు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐ కృష్ణయ్య ట్రాఫిక్ శాఖకు బదిలీ అయ్యారు. ఈ బదిలీలు పోలీస్ శాఖలో మరిన్ని మార్పులకు దారితీస్తాయని మరియు స్థానిక ప్రజల పట్ల పోలీసులు మరింత సమర్థంగా విధులు నిర్వహిస్తారని భావిస్తున్నారు.

# చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బిట్ బ్యాంక్ ల పంపిణీ



దేవరకొండ, ఫిబ్రవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)

చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, మాథ్స్, సైన్స్ సబ్జెక్ట్‌లతో కూడిన బిట్ బ్యాంక్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో 100 మంది విద్యార్థులకు ఈ బిట్ బ్యాంక్‌లు అందించారు. ఈ సందర్భంగా చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు హన్మంతు వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ, చదువు ఒక్కటే మనిషిని ఉన్నత స్థాయి కి తీసుకెళ్తుందని, 10వ తరగతి అనేది ప్రతి ఒక్క విద్యార్థికి చాలా విలువైనదని పేర్కొన్నారు. ఈ నెల రోజులు కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని, తల్లిదండ్రులకు, గురువులకు, మన ఊరికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే ఈ విద్యా సంవత్సరం నుండి మార్కుల రూపంలో ఫలితాలు వెలువడుతున్నందున, దేవరకొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థుల్లో టాప్ మార్కులు పొందిన విద్యార్థికి చంద్రన్న గోల్డ్ మేడల్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ గోల్డ్ మేడల్‌కి రూ. 50,000 నగదు ప్రోత్సాహకం కూడా ఉంటుంది. ప్రతి సంవత్సరం చంద్రన్న వర్ధంతి జనవరి 24వ తేదీన ఈ మెడల్ అందజేయనున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారావు, పాఠశాల ఉపాధ్యాయులు బక్కయ్య, సంతోష్ రెడ్డి, గిరి లక్ష్మయ్య, వినయ్ కుమార్, పాండ్రినాథ్ అంజయ్య, శ్రీపతి రావు, హెప్సిబా, లోక్యా నాయక్, మెర్లిన్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, జగదీశ్వర్, చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు హన్మంతు సాయి చంద్ర గౌడ్, అనిల్, పృథ్వి, అంజి తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ నుండి బీజేపీలో చేరిన చంద్రయాన్ పల్లి తండా యువ నాయకులు



**ఆమనగల్లు, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఆమనగల్లు మున్సిపాలిటిలోని పార్టీ కార్యాలయంలో, కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఆమనగల్లు మున్సిపాలిటి చంద్రయన్ పల్లి తండా 1వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి సమక్షంలో బీజేపీ పార్టీ తీర్థం పుచ్చుకున్న నేతలు సురేందర్ నాయక్, ఎన్ గోపి, అశోక్, కేతావత్ వినోద్, కె మల్లేష్, ప్రభాస్, సభావత్ శివరాం, వి శంకర్, మరియు 40 మంది నాయకులు బీజేపీ కుటుంబంలోకి స్వాగతించారు. గౌరవప్రదమైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యొక్క పరివర్తనాత్మక నాయకత్వంపై వారి విశ్వాసం మరియు విస్కిత్ భారత్ పట్ల ఆయనకున్న దృక్పథం వారిని బీజేపీలో చేరే దిశగా ప్రేరేపించిందని వారు పేర్కొన్నారు. సుపరిపాలన, సమ్మిళిత అభివృద్ధిపై దృష్టి సారించి, ప్రతి పౌరునికి ఉజ్వల భవిష్యత్తు ఉండేలా సుసంపన్నమైన తెలంగాణను నిర్మించేందుకు ఈ ముఖ్యమైన జోడింపు శక్తినిస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆమనగల్లు మున్సిపాలిటి అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, బీజేపీ పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ నరసింహ, కౌన్సిలర్లు కృష్ణ యాదవ్, చెక్కల లక్ష్మణ్, నాగర్ కర్నూల్ జిల్లా బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు విష్ణు చారి, సజ్జ, మల్య, అమ్రు, రమేష్, లక్య, నరసింహ, కాళ్యాణ్, శ్రీకాంత్, సివుల, వాసు, శంకర్, సిద్ధు, లక్ష్మణ్, రాములు, మరియు భారీ సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గట్టు ఇప్పలపల్లి మండల కేంద్రంగా చేయాలి అనే డిమాండ్ కు ఆచారి మద్దతు



**ఆమనగల్లు, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

గట్టు ఇప్పలపల్లిని కొత్త మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ, స్థానిక యువకులు మరియు జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మాజీ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. తల్లోజు ఆచారి మాట్లాడుతూ, గతంలో చేసిన ఉద్యమ తీరును నెమరు వేసుకుంటూ, తన వంతు పాత్ర కచ్చితంగా ఉంటుందని తెలిపారు. గట్టు ఇప్పలపల్లి మండల కేంద్రం కావాలని, కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు కోసం చేసిన ఆమరణ నిరాహార దీక్షలో ఈ ప్రాంతాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని అప్పట్లోనే కోరినట్లు గుర్తుచేశారు. మీరు చేసిన దీక్షలకు సంఘీభావం తెలిపానని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. అదేవిధంగా, గ్రామానికి బ్యాంకు కచ్చితంగా తీసుకువస్తానని, మీ ఉద్యమానికి మద్దతు తెలుపుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఐఎన్టీయూసి మరియు ఏఐటీయూసి ఆధ్వర్యంలో నిరసన




**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఐఎన్టీయూసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్. సంజీవరెడ్డి ఆదేశాల మేరకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఈ రోజు హైదరాబాద్‌లో నిరసన కార్యక్రమం జరిగింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ట్యాంక్ బండ్ x రోడ్డు వద్ద తెలంగాణ రాష్ట్ర ఐఎన్టీయూసి శాఖ మరియు ఏఐటీయూసి, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నిరసన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల వ్యతిరేకంగా చేస్తున్న విధానాలను నిరసిస్తూ ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, నాగన్న గౌడ్, పర్వతాలు, ఐఎన్టీయూసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల ఐఎన్టీయూసి నాయకులు, కార్మిక సంఘాల నాయకులు కూడా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలే వివేకవంతులనుచేస్తాయి

**-వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని**



**వనపర్తి, ఫిబ్రవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థులను వివేకవంతులుగా మారుస్తాయని, వారిలో ఉన్న సృజనాత్మక శక్తిని బయటకు తీసేకేంద్రాలని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ లో మూడు రోజుల పాటు జరిగిన సైన్స్ ఫేర్ వేడుకలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఈమూడు రోజుల పాటు ఎంతోమంది విద్యావేత్తలు,రాజకీయ నాయకులు, ప్రముఖులు సైన్స్ ఫేర్ కు హాజరై విద్యార్థులను అభినందించి ప్రశంసల వర్షం కురిపించారు. చివరి రోజు వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ప్రయోగాలను వీక్షించారు. విద్యార్థుల మెడికల్ క్యాంపును సందర్శించి విద్యార్థులందరినిఅభినందించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డీ.ఈ.వో మాట్లాడుతూ ఎంతో మంది శాస్త్రవేత్తల కృషి వల్లే ఈరోజు మనం విద్యా, వైద్యరంగం, శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధిని సాధిస్తున్నామని శాస్త్రవేత్తల కృషిని ఆయన ప్రశంసించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్దుల్ ముబిన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**కడ్తాల్, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

కడ్తాల్ మండల కేంద్రంలో, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనమండలిలో మరియు శాసనసభలో ఆమోదం పొందిన సందర్భంగా, దళిత నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షుడు కంబాల రామకృష్ణ, సేవాదళ్ కడ్తాల మండల అధ్యక్షులు గురిగల్లా లక్ష్మయ్య, అన్మా సర్పంచ్ శంకర్, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గూడెపు సిలారి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమాన్ నాయక్, చల్లంపల్లి మాజీ ఎంపీటీసీ గుర్కా పర్వతాలు, యాదవ్ జాంగిర్ అలీ, మాజీ వార్డ్ మెంబర్ మంకీ శీను, కాలే వెంకటేష్, సిద్ది గారి దాసు, బందరి నరసింహ, తుప్పరి మహేష్, బందరి పెయింటర్ రమేష్, శ్రీకాంత్ ముత్య నాయక్, గుర్క శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం పటిష్టమైన భద్రత మధ్య ఉంది

**-మండలానికి ఒక ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మించాలి**

**-జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్ష్ సురభి**

**వనపర్తి, ఫిబ్రవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**

జిల్లాలోని ఈవీఎంల గోదాము పట్టిష్టమైన భద్రత నడుము ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ ఈ.వి.యం గోదాము నెలవారీ తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి పరిశీలించారు. జిల్లా కేంద్రలోని ఈవీఎంల గోదాము పోలీసుల పర్యవేక్షణలో నిరంతర నిఘా లో ఉందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోదాం దగ్గర నిత్యం విధులు నిర్వహిస్తున్న పోలీసుల వివరాలు అడిగి రిజిస్టరు ను పరిశీలించారు. గోదాము వద్ద సీసీ కెమెరాలతో పర్యవేక్షణ గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**-నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు పరిశీలన**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయాలని సూచించిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు? అని ప్రశ్నించగా.. హౌసింగ్ డిఈ బదులిస్తూ 23x20 విస్తీర్ణంలో, రూ. 5 లక్షల వ్యయంతో, సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. కాగా మోడల్ హౌస్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాల విషయంపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జెడ్పీ సీఈవో యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జడ్పీ డిప్యూటీ సీఈఓ రామమహేశ్వర్,హౌసింగ్ డిఇ విటోబా, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.





# కామారెడ్డి డిక్లరేషన్ కు పంగనామాలు పెట్టిన కాంగ్రెస్

-చట్ట బద్దత కల్పించకుండా బి.సిలను మోసం చేసిన కాంగ్రెస్

-పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు పలుసరమేష్ గౌడ్, నందిమల్లఅశోక్



**వనపర్తి, ఫిబ్రవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కాంగ్రెస్ పార్టీ జనాభాలో 50శాతం పైగా ఉన్న బి.సి లకు అంతే శాతం సీట్లు కేటాయిస్తామని చెప్పి 14నెలలుగా ఊరించి ఇప్పుడు ఆదరాబాదరాగా సర్వే నిర్వహించి 42శాతంగా తేల్చడాని బి.సి బిడ్డలను మరోసారి మోసం చేయడానికే అని పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్,జిల్లా బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ లు ఆరోపించారు. కె.సి.ఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 1.85 కోట్లు ఉన్న రాష్ట్ర జనాభా ఇప్పుడు 1.64 కోట్లకుతిరోగమనదిశలో ఉండడమంటే ఇది కాంగ్రెస్ కుట్రే అని తేల్చారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.సిల ఓట్లు కొల్లగొట్టడానికి బి.సి ల పట్ల ప్రేమ ఒలకబోస్తూ అసెంబ్లీలో చట్ట బద్ధత కల్పించకుండా కేంద్రం మీదికి నెపం నెట్టి కాంగ్రెస్ చేతులు దులుపుకున్నారు అని అశోక్ దుయ్యబట్టారు. కేవలం 96శాతం సర్వే జరిగింది అని చెబుతున్న ప్రభుత్వం నిజాలను దాచిపెట్టి సభను తప్పుదోవ పట్టించిందని పట్టణ ప్రాంతాలలో కేవలం 35శాతం మాత్రమే ప్రజలు వివరాలు నమోదు చేసుకున్నారని 4శాతం మంది తమ వివరాలు నమోదు చేసుకోలేదని ఇన్ని తప్పు తడకలు పెట్టుకొని ఏట్లా బి.సి ల జనాభా శాతం 42 శాతం అని తెలుస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం బి.సి.జనాభా లెక్క తేల్చి చట్టబద్ధత కలిపించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పి.రమేష్ గౌడ్ ,నందిమల్ల.అశోక్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 20శాతం మిగిలిపోయిన బి.సి.జనాభా లెక్కించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశములో మాజీ కౌన్సిలర్ కంచె.రవి,గౌడ్ నాయక్,స్టార్.రహీమ్,చిట్యాల.రాము,తోట.శ్రీను,వజ్రాల.రమేష్ తదితరులు ఉన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## అభ్యసన సామర్థ్యాలను పరిశీలన

వనపర్తి జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ యుగంధర్.



**వనపర్తి, ఫిబ్రవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** పెబ్బేర్ మండలం కంచిరావుపల్లి ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ కోఆర్డినేటర్ యుగంధర్ మరియు మండల విద్యాశాఖ అధికారి జయరాములు సందర్శించారు. పాఠశాలలోని 3వ, 4వ తరగతి మరియు 5వ తరగతి విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాలను తెలుగు మరియు గణితంలో పరిశీలించారు. లైబ్రరీ పీరియడ్ ను కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయులు ఎఫ్ ఎల్ ఎన్ ప్రకారం బోధన చేయాలని, వర్క్ బుక్స్ ను ఎప్పటికప్పుడు పరిశీలించి విద్యార్థులకు తగిన సూచనలు చేయాలన్నారు. జాలి ఫోనిక్స్ కార్డ్స్ ఉపయోగించి ఇంగ్లీష్ ప్రొనౌన్సియేషన్ నేర్పించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు విద్యా సంస్థల బంద్ కు ఎబివిపి పిలుపు



**షాద్ నగర్, ఫిబ్రవరి 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

షాద్ నగర్ శాస్త్ర ప్రైవేటు పాఠశాలలో జరిగిన సంఘటనను నిరసిస్తూ, ఆధునిక భారత విద్యార్థి పరిషత్ (ఎబివిపి) నేడు పాఠశాలలు బంద్‌కు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా, ఎబివిపి నాయకులు మాట్లాడుతూ, పాఠశాలలు తక్షణమే ఈ బంద్‌కు సహకరించాలని, నిరసనలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ సంఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియజేయాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థి నీరజ్ మృతి బాధాకరం



**షాద్ నగర్, ఫిబ్రవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)** షాద్ నగర్ పట్టణానికి చెందిన నీరజ్ అనే పదవ తరగతి విద్యార్థి సహస్ర ప్రైవేటు పాఠశాల భవనం పైనుంచి దూకి మృతి చెందడం చాలా బాధాకరమని, దురదృష్టకరమని సామాజికవేత్త నీల రవీందర్ ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు పాఠశాల యజమాన్యంపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదని అన్నారు

## కల్వకుర్తిలో సీసీ రోడ్డు పనుల పరిశీలన



**కల్వకుర్తి, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో మంజూరైన సీసీ రోడ్డు పనులను కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. ఈ రోడ్డు పనులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరయ్యాయి. పనులు నాణ్యత పాటించి, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి, నాని యాదవ్, జమ్ముల శ్రీకాంత్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన జూపల్లి భాస్కరరావు



**చారకొండ, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** : చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో కొన్ని రోజుల క్రితం చాకలి మల్లమ్మ మృతి చెందడంతో, ఈ విషయం కార్యకర్తల ద్వారా తెలుసుకున్న వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు స్పందించి, మానవతా హృదయంతో మృతురాలి కుటుంబానికి 5000 రూపాయలు అందించారు.

## తాజా మాజీ లకు ఘన సన్మానం

-ఆత్మీయ సత్కార సభకు హాజరైన మాజీ మంత్రి



**వనపర్తి, ఫిబ్రవరి 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** బుధవారము వనపర్తి మున్సిపల్ కౌన్సిల్ 2020 -25 సభ్యులకు వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు అందరికీ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీలో గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కి స్థానిక కౌన్సిలర్లు అందరూ కష్టపడి పని చేయడం ఎంతో ఆనందంగా ఉందని వచ్చే ఎన్నికల్లో కూడా బి ఆర్ ఎస్ శ్రేణులు విజయం సాధించి పట్టణ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయన అన్నారు.

## భయపెట్టిస్తున్న బంగారం ధరలు

-పాతతూకం లక్ష రూపాయలకు చేరిన బంగారం ధర,

-గోపీనాథ్ జువెలరీ వ్యాపారి



**వనపర్తి, ఫిబ్రవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** బంగారం ధరలు గతం వారం రోజులుగా భారీగా పెరుగుతు వ్యాపారస్తులను కొనుగోలుదారులను భయపెట్టిస్తున్నాయని కొండు గోపీనాథ్ అన్నారు ప్రస్తుతం బంగారం ధర ఆల్ టైం గరిష్ట స్థాయికి చేరుకున్నాయి 10 గ్రాములు 87500 కెనడా, చైనా మెక్సికోలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోస్తాయని,ఆర్థిక వృద్ధికి ఆటంకం కలిగిస్తాయని పెట్టుబడిదారులు ఆందోళన చెందడంతో పెట్టుబడిని బంగారం మీదకు మళ్లిస్తున్నందున పరుగులు పెట్టిన బంగారం ధర ఇప్పుడే పెళ్లిళ్ల సీసన్ స్టార్ట్ అయినందునసామాన్యులు కొనలేని పరిస్థితిలోకి వెళ్లిన బంగారం ధర, సంక్రాంతి పండుగ తర్వాత పెళ్లిళ్ల కు కొద్దిపాటి అడ్వాన్సులతో ఆర్డర్లు తీసుకున్న బంగారం వ్యాపారస్తుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. సంక్రాంతికి 80,000 ఉన్న బంగారం ధరనేడు 87,500 కు చేరింది.ఇంకా ఈ ధరలు ఎంత దూరం వెళ్తాయోనని కొనుగోలుదారులు వ్యాపారస్తులు ఆభరణాల తయారీదారులు భయపడుతున్నారాని స్ గోపినాథ్ జువెల్లర్ స్వర్ణ శిల్పి అన్నారు.

# సిగరెట్లు వల్ల ఆరోగ్య సమస్యలు





**– డాక్టర్ వాస సింధూజ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సిగరెట్లలో వినియోగించే రసాయనాలు అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి. సిగరెట్లలో నికోటిన్, టార, కార్బన్ మోనాక్సైడ్, ఫార్మాల్డిహైడ్, అమోనియా వంటి 7,000కు పైగా హానికరమైన రసాయనాలు ఉన్నాయి. ఈ రసాయనాల వల్ల ఆరోగ్యపరమైన అనేక సమస్యలు ఏర్పడతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొగ తాగడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తుల క్యాన్సర్, బ్రాంకైటిస్, ఆస్థమా వంటి సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే, నోరు, గొంతు, ఊపిరితిత్తులు, పొట్ట తదితర భాగాల్లో క్యాన్సర్ ముప్పును పెంచుతుంది. మెదడు సమస్యలు, ప్రెగ్నెన్సీ సమస్యలు, తక్కువ ఆయుష్షు వంటి అనేక సమస్యలను పొగ తాగడం వల్ల ఎదుర్కోవాల్సి వస్తుంది. పొగ తాగడం మానుకోవడానికి దృఢ సంకల్పం అవసరం. డాక్టర్ సలహాతో నికోటిన్ రీప్లేస్మెంట్ థెరపీ లేదా మందులు తీసుకోవడం ద్వారా ఈ అలవాటును మానుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, రోజూ వ్యాయామం చేయడం, ధ్యానం, యోగా చేయడం వంటి మార్గాలను అనుసరించవచ్చు. హోమియోపతి ద్వారా కూడా పొగ తాగడం మానటానికి సహాయపడుతుంది. హోమియోపతి మందులు శరీరాన్ని సహజంగా డీటాక్స్ చేయడంలో సహాయపడతాయి. ఈ మందులు ఒత్తిడి, డీటాక్స్, నిద్ర సమస్యలకు ఉపయోగపడతాయి మరియు ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం, పొగ తాగడం మానటానికి తగిన మార్గాలను అనుసరించి, దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని డాక్టర్ వాస సింధూజ తెలిపారు.

# నియోజకర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యం





**– టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రాష్ట్రంలోని నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో, నియోజకవర్గ వ్యాప్తంగా జాబ్ రిక్రూట్మెంట్ డ్రైవ్స్ నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రముఖ కంపెనీ ఫాక్స్ కాన్ నిర్వహిస్తున్న జాబ్ రిక్రూట్మెంట్ ప్రక్రియలో భాగంగా, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు, ఈ రోజు మాసబ్ ట్యాంక్‌లోని టాస్క్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడింది. ఈ ఇంటర్వ్యూలలో కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చౌదర్ పల్లి నుండి 16 మంది మహిళలు పాల్గొని విజయవంతంగా ఇంటర్వ్యూలు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా, ఈ మహిళలకు ప్రముఖ ఫాక్స్ కాన్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఈ సందర్భంగా, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగ అవకాశాలు అందించడానికి ముందుకు వచ్చిన ఫాక్స్ కాన్ కంపెనీకి కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యంగా మహిళల కోసం ప్రత్యేక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనే ధ్యేయంగా జాబ్ రిక్రూట్మెంట్ డ్రైవ్స్ నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. దాదాపు 3000 మంది నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ టీం సభ్యులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆముదం పంట క్షేత్ర దినోత్సవం





**వంగూరు, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

: వంగూరు మండల కేంద్రంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ఈరోజు ప్రాంతీయ పరిశోధన కేంద్రం పాలెము ఆముదము విభాగము శాస్త్రవేత్తలు డాక్టర్ నళిని, డాక్టర్ సైదయ్య, డాక్టర్ ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ దివ్యరాణి మరియు డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో ఆముదం పంట క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవి కిరణ్ రెడ్డి మరియు రాములు పాల్గొన్నారు. ప్రథమ శ్రేణి ప్రదర్శనలో భాగంగా జాతీయ నూనె గింజలు పరిశోధన స్థానం నుండి విడుదల చేసిన ఆముదము సంకరము ఐసిఎచ్-5ని రైతులు సాగు చేశారు. శాస్త్రవేత్తలు ఆముదము మరియు ఇతర ముఖ్య పంటల్లో రకాలు, సాగు పద్ధతులు మరియు సంరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ మరియు సంక్షేమ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి పాల్గొని, రైతులు తక్కువ పెట్టుబడితో సాగు చేసే ఆముదం పంట వేడుకలను చర్చించారు. ఈ సందర్భంగా, ఆముదము సాగుచేసిన రైతు రాములు తన అనుభవాలను గ్రామ రైతులకు వివరించారు. అదేవిధంగా మాధవులు కూడా ఆముదం పంట సాగు అనుభవాలను రైతులకు వివరించారు. వంగూరు మండలం వ్యవసాయ అధికారి ప్రియదర్శిని రైతులతో మాట్లాడుతూ, ఆముదం పంటకు పూర్వవైభవాన్ని తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రేమ్ కుమార్, ఆదర్శ రైతులు కృష్ణారెడ్డి మరియు 60 మంది రైతులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు రాములు సాగుచేసిన ఆముదము ఐసిఎచ్-5 పొలాన్ని సందర్శించారు.

# ముజమిల్ ను అరెస్టు చేసిన కల్వకుర్తి పోలీసులు

**కల్వకుర్తి, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని జామియా మసీదులో నమాజ్ చదివించే ముజామిల్ అనే వ్యక్తి, స్థానిక ప్రజల వద్ద కోట్ల రూపాయలను మోసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొందరు బాధితులు ముజామిల్‌పై కల్వకుర్తి సీఐ నాగార్జున మరియు ఎస్ఐ మాధవరెడ్డికి ఫిర్యాదు చేశారు. ముజామిల్‌ను వారం రోజులలో పట్టుకోవడంలో పోలీసులు విజయం సాధించారు. ఈ సందర్భంలో, కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, ముజామిల్ గురించి పూర్తి వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి మరియు కల్వకుర్తి కానిస్టేబుల్ నజీర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్‌లో ఆర్టీసీ బస్సు-ఆటో ఢీ



**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలో బుధవారం జరిగిన ఆర్టీసీ బస్సు-ఆటో ఢీకొన్న సంఘటనలో పలువురు గాయపడ్డారు. ఈ ప్రమాదం జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ సమీపంలో ఉన్న ప్రైవేట్ కాలేజీ ఎదుట జరిగింది. గాయపడినవారు తక్షణమే సమీపంలోని ఆసుపత్రికి తరలించబడినట్లు సమాచారం. ఈ ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ మరియు ఆటో డ్రైవర్‌పై చర్యలు తీసుకోవడానికి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## హైదరాబాద్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం సాధించిన సందర్భంగా సంబరాలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో ఆమోదం పొందిన సందర్భంగా గాంధీ భవన్‌లో ఘనంగా సంబరాలు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం హాజరయ్యారు. వారికి భారీ గజమాలతో సత్కారం చేశారు. మేడ్చల్ జిల్లా ఎస్సీ భాగం అధ్యక్షులు పత్తి కుమార్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం సాధించినందుకు ఈ సంబరాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. సభలో మాట్లాడిన నాయకులు ఈ బిల్లుతో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా మార్గం సుగమం అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుకు మద్దతు తెలిపినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అచ్చంపేటలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన



**అచ్చంపేట, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

అచ్చంపేట పట్టణ పరిధిలో బుధవారం, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది. ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు సంజీవయ్య, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఈ నిరసన జరగింది.

ఈ సందర్భంగా, పత్రిక విలేకరులతో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై విద్వేషం చూపుతుందని, రాష్ట్రానికి బడ్జెట్లో ఒక రూపాయి కూడా కేటాయించకపోవడం కక్ష సాధింపు చర్య అని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం నుండి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ, ఒక్కరు కూడా గొంతు ఎత్తకపోవడం బాధాకరమని అన్నారు. ఎలక్షన్లున్న రాష్ట్రాలు ఢిల్లీ, బీహార్‌లో కోట్ల రూపాయలు విడుదల చేసి, తెలంగాణ రాష్ట్రంలో బడ్జెట్ కేటాయించకపోవడం కక్ష సాధింపు చర్య అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ అచ్చంపేట పట్టణ అధ్యక్షులు ఎండి గౌస్ పాషా, ఉపాధ్యక్షులు మౌలానా తదితరులు పాల్గొన్నారు.